చిన్నకథ

ఎందుకు తెచ్చావ్ రాజా మళ్ళీ ఈ పూట?

'అన్నం దేంతో తినమన్నావు?'

'ఆవకాయ,...'

'మళ్ళీ తెచ్చా! వాటిని నడిచేయోగం చెయ్యి అక్కయ్యా' అని నవ్వుతూ వెళ్ళిపోయాడు రాజు!

ఆమె గడుముల్లు విరిగిపోయిన నాగుపర్రం పిడిచే నువ్వులు మధ్యే దీర్ఘంగా విటూర్పు విడిచింది. తన అభిమాన దేవతా పాళ్ళపిండా పూలు, గంధమూ వగైరా సుగంధ ద్రవ్యాలతో అలంకరించి ముందు పూర్వాపి పిమీలపంగా చూస్తుండే తికుడిలా రాజు వంతోపవదేవాడు తనకు పూలు తెచ్చిన! అతడితో 'నీవు ఇహ తీసుకరాకు'ని ఎలాచెప్పాలో తోచిందుకో లేక పోయింది. అతని నిరీహ మైన ఉపాసనను అపార్థం చేసికొని 'ఇట్లా ప్రకటించడం నా మర్యాదకు భంగం నాయనా! ఈ వేషాలు మానెయ్యి' అని అంటే నల్లటిరంగు పులిమిన తలను బాగా రుంచి మరేమీ జవాబీయకుండా వెళ్ళిపోతాడు! మరి అగడడమూ అవపడదు! అత డంత అలిగి మానవంతుడే!

'ఇదే తాను కోరుకుంటున్నదా!' అని తనకు తాను ప్రశ్నించుకుంది. ఊహూ! అందుకేమీ జవాబు సిద్ధంగా లేదు. ఆ వస్తువు ఆమె హృదయ కర్మాగారంలో తయారుకాను గూడా కాదు.

ఆ పూలగుత్తి అల్లాగే పట్టుకొని కిటికీ కమ్ముల్లోంచి వీధిలోకి చూస్తూ నుంచుంది ఆమె! మేడమీదినుండి మెత్తటి కాన్‌వాస్ బూటుతో దిగుతూ పెన్సిన్ రాకెట్‌తో రాజు వెళ్ళిపోయాడు. హృదయంలోని భారంపోయి తేలిక పడ్డట్టయింది ఆమెకు!

వచ్చే పొయ్యే వాళ్ళను చూస్తూ ఉంది వీధిలో వెళ్ళే ఏ పెద్దమనిషీ వదలకుండా ఆమెను చూస్తూ ఏదో పని ఉన్నట్టు వెనక్కు తిరిగి చూసి వెడుతున్నారు!

"ఇందరిను వెచ్చిత్రించే వస్తువే రాజుమా మైలంలోకి ఈడ్చుక పోతూంది!"

"వీ! అతడి హృదయం స్ఫటికం లాటిది.'"

తనలో తానే తన ప్రశ్నకు తానే సమాధానం చుకున్నది. ఆమెకు చెప్పాలు చప్పుడు చేసుకుంటూ ఎవరో వస్తున్నారు.

"ఇంత చీకట్లో నీ వెక్కడున్నావ్ కల్యాణీ!"

"ఇక్కడే! ఇక్కడే!" బాగా బొంగురు పోయిన కంఠంతో జవాబిచ్చింది.

"చీకట్లో ఎందుకున్నావ్? లైట్ వేసుకో రాదూ?" అని ఆప్యాయంగా పలుకరిస్తూ స్విచ్ వేశాడు. లైటు వెలిగింది. ఇంకా కల్యాణి చేతుల్లో పూలగుత్తి ఉండనే ఉంది అది చూచిన రాధాకృష్ణ పెరిగి పోతున్న ఆశ్చర్యం!

'ఇదస్సు మాట! అసలు సంగతి!'

కల్యాణి అట్లాగే వుంది. పుడుపులు విప్పుకునేందుకు రాధాకృష్ణ వెళ్ళిపోయాడు చెప్పు ఇకు బాగా నేంతేసి రాస్తూ!

ఆ పూలు తనకు దూరంగా వుంటాలనే ఆలోచన ఆమెకు రాలేదు. రాధాకృష్ణ గబగబా వచ్చి పూలగుత్తిని చీల్చివేశాడు. అప్పటికి అతని కోసం కొంచెం లగ్గింది.

'నీ వెందుకిల్లా వ్యవహరిస్తున్నావో తెలుసు గోలేని మూర్ఖుణ్ణేమీ కాదులే కల్యాణీ!'

'అసలెందు కనుమానిస్తున్నారు?'

'ఎందుకా! పూలు తేవద్దని రాజుతో చెప్పమని ఎన్ని మార్లు చెప్పాను! నీవేమైనా ఖాతరు చేశావా?' అని కొంచెం ఆడిగాడు రాధాకృష్ణ 'రా తెండుకు పూలకాసుకిలు తెస్తున్నాడో కూడా తెలుసులే!'

ఆమెకు నవ్వాలో ఏడవాలో తెలీలేదు. రెండిటిని మధ్యదశలో వుండనుకోరుంచుచిది!

"దూరంగా వుంటున్న ఆ అబ్బాయిని మీ రెండుకు తెచ్చారో తెలీదు ఆ అబ్బాయి ఏ నెలరితో పూలు తెస్తున్నాడో కూడా తెలీదు అందుమీద మీ రెండుకు నిమిషం నిమిషానికీ మండిపడుతూ అర్థంగాని భాషలో మాటాడుతున్నారో ఊహించుకోలేను. ఇవ్వంతా చెప్పినా తెలుసుకోలేను. తెలుసుకోవాలనీ లేదు" అని ఆమె తొన్నచేతో కోడెచపు సరసరా వెళ్ళిపోయినట్లుగా వెళ్ళిపోయింది.

ఇలా కావడానికి కారణం తనే అని అనుకున్నాడు రాధాకృష్ణ! దారిని వెళ్ళే దారిద్ర్యాన్ని వెంబడి వేసుకు వచ్చింది తనే! తన అన్నయ్య స్నేహితుడి కొడుకని తాను కాస్తంత పెంపు ఎందుకు మొగమోటపడ్డాడు? బలవంతంగా మూలుగుతూ నిద్రపోయ్యేవాళ్ళు! మౌనము దానివి కాదుగా!"

విజయనగరం మహారాజా కాలేజీ విద్యార్థినులు, విద్యార్థులు యువజన శిబిరాన్ని నిర్వహించిన సందర్భంలో కాలువను త్రివ్వారు

నీలవు ఉత్తరం ★ ★

నిరోధించి ఆమాటలను సహించి ఉండడం చేత అతని కోపం గట్టు విరిదన్ని పారుతున్న నదిలా విభృంభించేందుకు సదాయత్నం చేస్తుండేది!

రాధాకృష్ణరాజుతోనే అన్నాడు "కాలేజీకి దగ్గరలో భోజనం వస్తుంటే బాగుంటుంది కాదూ? పోనీ హాస్టల్‌లో చేరరాదూ రాజూ?"

రాజుకు రాధాకృష్ణ మాటలోని వ్యంగ్యమేమీ గోచరించలేదు. సూటిగా తిన్నిగా అర్థం తీసికొని "మా అక్కయ్య భోజనం కోసం వందమైళ్ళేనా వొస్తాగా" అని అతడి నోరు మూయించాడు!

కనీసం రాజు స్వచ్ఛమైన నేత్రాలుగానీ పవిత్రమైన సోదరీ సమ్మంధంగానీ అతడికి కించిత్ దురూహ్యకుడ్డాన్ని కదలించలేకపోయింది!

రాధాకృష్ణ ఆపీసుకు పోయి రెండు రోజులయింది కాబట్టి ఇంతవరకూ రాలేదు. రాజుకు రాధాకృష్ణ ఇంటికి రెండు రోజులుగా రావడం లేదని తెలీనివ్వకుండా నేర్పుగా వ్యవహారం కల్యాణి నడుపుకు పోతూంది! ఆమె హృదయంలో ప్రళయం ముందు భయంకర సూచనలు ఆవరించాయి ఆ తాలూకు భయాలేవీ ముఖంలోకి రానీయకుండా నిశ్చలంగా రాజుకు దర్శనమిస్తూ ఆమె అల్లకిల్లోలం రాజుకు తెలియనిచ్చేదిగాదు.

మేడమీద రాజు తన గదిలో కూర్చొని ఉన్నాడు. అతని అలికిడి ఏమాత్రమూ లేదు. ఏదేనా కొంచెం విశ్రాంతి దొరికితే విధ్రపోయే స్వభావం రాజుది! నిద్రపోతున్నాడనే అనుకుంది కల్యాణి!

కిటికీలోంచి అవుపిస్తూండే వింత దృశ్యాలు చూస్తూ ధ్యానమగ్నురాలై ఉన్నట్టుగా ఉంది కల్యాణి! ఆమె కొమ్ములమీద తెరచిన పుస్తకము అట్లాగే అడిఉంది చదువుదామని తెచ్చిన పుస్తకము చదువలేక తెరచి, అనంతమైన భారంతో సందిగ్ధితమైన హృదయమీద పెట్టుకొని పడుకున్నది!

'కల్యాణీ!'

ఉలిక్కిపడి చూసింది. ఎదురుగుండా గుమ్మంలో శారద కనబడింది. తెల్ల కోలు సంతోషంతో తడబడే పదాలతో ఆహ్వానించింది.

'మా యింటికి పొత్తుగా రావడం మానేశావేం?' అంది శారద నవ్వుతూ! కల్యాణి గూడా నవ్వబోయింది. ఆనవ్వు అసహజమైన వికృతము చేసింది ముఖాన్ని! శారద ఆమె పడే ఉద్విగ్నతను గమనించనేలేదు.

అంతా తెలిసిన నీవూ ఇంత అసభ్యంగా వ్యవహరిస్తావని ఎట్లు అనుకునేది కల్యాణీ? విధానంగా రాధాకృష్ణ మొగంలోకి చూడు రవంతేసేపు! ఎల్లా తయారయ్యాడో! టి.బి. రోగిలా పాలిపోయి ఉన్నాడు. ఏమిటీ? ఇదంతా? అతగాడి నడిగితే మరేమీ లేదని తప్పుకొని పోతున్నాడు. ఏధంతా గోలగోలగా అనుకుంటున్నా నీ చెవుల కేమీ వినిపించడం లేదు కల్యాణీ? శుభ్రంగా వుండలేక ఎందుకొచ్చిన గోల? ఆ రాజును మెసలోకి వెళ్ళమని చెప్పు! అతనికి ఉండే అనుమానానికి ఇంకా నీవు దోహదం కల్పిస్తున్నావు! ఆలోచించు ఏపేమీ చిన్న పోతూంది ఈ కబుర్లతోటి!"

'ఊరుకునేది లేదమ్మాయ్! ఇందుకు సంజాయిషీ ఏది ఇస్తావో ఇవ్వు." "ఆ రాజు నీకు ఏమీ తెస్తాడు ఎందుకిసీ? వొద్దని చెప్పలేవా?"

"శారదా!" చాలా బలహీనంగా అరిచింది. పాము నోట్లో ఇరుక్కొని దారి గానక అరుస్తుండే కప్పు అరుపులా చాలా జాలి పుట్టిస్తూంది.

"రాధాకృష్ణ విషయం కొంచెమైనా ఆలోచించావా? నిజంగా అవులాంటివాడ్ని నిలువునా అన్యాయం చేస్తావా? నేను ఊరుకునేది లేదమ్మాయ్! నిజం చెప్పాల్సిందే! రెండు రోజులనుండీ వాడు ఇటికి రాకుండా ఉన్నాడని నీవు బహుశా మరిచిపోయినా నే నెల్లా మరచిపోగలుగుతాను? నాకు ఎంత చెడిపోయినా నా తమ్ముడేగా!"

"ఉన్న తప్పులన్నీ నా నెత్తిమీద రుద్దుదామని వచ్చావా శారదా" దీనంగా అరిగింది కల్యాణి!

"ఊహూ! అందుకుకాదు వచ్చింది"

"అయితే నా తిప్పేమిటో చెప్పుకు దా విందిసావే! అని పరుసగా చెప్పు శారదా వింటాను."

"రాధాకృష్ణ ఎందుకు ఇంటికి రావడం లేదు? మా యింటో ఎందుకు ఉండి 'నరకం'కి నన్ను నెట్టెయ్యకు శారదా' అని వాపోతున్నాడు

కల్యాణి అందుకేమీ సమాధానం చెప్పలేకపోయింది. తాను బలేలతో పొడిచి కారం చలడమే కాకుండా ఊళ్ళోవాళ్ళ దగ్గరా చెప్పి వారి సానుభూతిని కాజేసి కూర్చున్న రాధాకృష్ణను గురించి ఏమి చెప్పగలదు? ఏదైనా చెప్పినా నమ్మే నిలిలో శారద ఉందా? ఆమెకు చేతనయిందిఒంటే కళ్ళనీళ్ళు కుక్కుకోడం.

నజల నేత్రాలు ఆమెకు చూపడం ఇష్టం లేక తలవంచి మౌనంగా ఉండి కల్యాణి! అనంత వ్యథ్వీమీద తానొక్కర్తే దోషి అయినటూ తన సంజాయిషీ కోసం లోకం లోకులందరినీ కూడగట్టుకొని శారద తనముందు నుంచున్నదని అనుకునే నేనరికి గడగడ వణకిపోయింది. అలా నిర్హేతుకరంగా భయపడేసరికి కల్యాణి దోషి అనే అనుకొని అందుకనే మౌనంగా తన దోషిత్వాన్ని ఒప్పుకుందని నిమ్మంది శారద!

కల్యాణికి ఇంత అపమానంలోనూ రాజెక్కడ విడిపోతాడనే భయం వేస్తూనే వుంది శారద తన్ను అవమానించినట్లే రాజునూ అవమానించితే రాజు త్వరలో ఉద్విగ్నుడైపోయి గోరంతలు కొండంతలు చేయకమానడు! అతడు తన అమాయకత్వాన్ని ఋజుత్వాన్నో లేకపోతే పిరికితనాన్నో యేవురించిన ముఖాన్ని భయంకరంగా పెట్టి అరుస్తాడు! అందువల్ల ఏమి ప్రయోజనం? అతను చెప్పులు శబ్దం చేసుకుంటూ మేడమీది నుండే రాజు దిగివస్తున్నాడు. అతడి ముఖం బాగా కందిపోయి సంధ్యాకాలంలో సూర్య బింబంలా నెత్తురు ఉబికి పోతూంది.

"ఉండు రాజూ కాఫీ కాచిస్తాను" ఎంత సేపటికి వస్తావో."

"చాలా తొరగానే వస్తాను అక్కయ్యా" ధైర్యంగా అని రాజు వెళ్ళిపోయాడు. నా శిష్యుడూ మరేమీ మాటాడుకోటం లేదు. కల్యాణి అనుమాన పడింది తనమీద ఒక్కటిగా వేస్తున్న అభాండాలు రాము ఏనే ఉంటాడని!

బయట జట్కాలు ఆగిన దప్పుడయింది. రాజు లోపలకు వచ్చాడు.

"హాలాహలం మింగి అమూల్య వస్తువులు పంచి ఇచ్చిన శివునిలా నా కోపం చాలా బాధలే పడ్డావ్ అక్కయ్యా! నీకు జరుగుతుంటే అన్యాయం తెలుసుకోకుండా ఏరోషంగా అపకారమే చేశాను! అన లీ అగ్నికణం ఎందుకు రేగి రాధాకృష్ణ హృదయాన్ని బస్మీభవటలం చేస్తుందో ఊహించుకోలేకున్నాను. నేను ఒక్కణ్ణే నిన్ను ప్రార్థిస్తున్నాను అక్కయ్యా నీవైనా నా విర్లోషిత్వాన్ని అంగీకరిస్తే చాలు! తృప్తిగా వెళ్ళిపోతాను. నేను ఎవళ్ళనైతే మాత్రమూ గా.....ఇది చాలా సేచిం! మీ విక్షి మాత్రం నీకే వెయ్యాలి అక్కయ్యా! అవసరాల్లో రాజును మాత్రం వెలిసెయ్యకు! కొంచెం జ్ఞాపకం ఉంచుకో! అంతే నేను కేడుకునేది! నీవు నాకు చెప్పలేకపోయా కూ నేను తెలుసుకోలేక పోయాను. రాధాకృష్ణ గారితో మాటాడి వెళ్ళిపోతాను నా కోసం నీవేమీ దుఃఖపడకు! నా తప్పు మైన సంగతులతో ఏమైనా కీడేవుంటే క్షమించు అక్కయ్యా! ఇంకా ఇంకా తప్పులు కలిగితే మరి మాటాడలేక వెళ్ళిపోతాడు రాజు!

కల్యాణి నేత్రాలు జలపూర్ణ కుంభాల్లాగా తొణికిసలాడుతున్నవి. శారద తన్ను వంచాలించుకునేందుకు ప్రయత్నం చేసింది!

'నన్ను మరిచిపోకు అక్కయ్యా' అని ఆమె చేతులు పట్టుకున్నాడు. కల్యాణి అతని తల ఆప్యాయంగా నిమిరి మరేమీ మాటాడలేకపోయింది.

సామాను సర్దడమైనాక బండివాళ్ళు కేకవేశారు. రాజు తల్లిని కౌగిలించి వెళ్లే లేగ దూడలా గిజగిజకుంటూ వెడుతున్నాడు దివాలా తీసిన వాడిలా తూలుతూ!

వాకిట్లోకి కల్యాణి వచ్చి 'అడ్రసు మరిచిపోకుండా వెంపు రాజూ!'' అంది.

'ఊఁ'

రెండు గుర్రబ్బళ్ళు శబ్దం చేసుకుంటూ పాగిపోయినవి. పిడి నుంచుపు తిరిగేదాకా చూస్తూ నుంచుంది కల్యాణి ఎండాకాలంలో ఎండిపోయిన చెలమ గుంతల్లాగా విర్జర్తి వంగా పొడి పొడిగా ఉన్నవి ఆమె నేత్రాలు!

'చాలా మంచి పనే జరిగింది! నాకు సంతోషంగా ఉంది.'

'అవును' అంది నిశ్చలంగా కల్యాణి!

ఏ విషయమ్మీద మంచివని అని శారద వెల్లడించిందో అర్థమవని కల్యాణి మరే విషయమ్మీద నొక్కి వొప్పుకుందో తెలీదు.

రాజు వెళ్ళిపోయాడన్న వార్త, బీటలు వారిన పొలంమీద వర్షపు చినుకులు పడ్డట్టుగా రాధాకృష్ణ హృదయం తియ్యటి వాసనలు రేగి మధురిత మయింది. వంతోవంతో కలకలలాడుతున్న ముఖాన్ని కల్యాణి వైపుగా ఉంచి తిరేకంగా స్నేహపిచ్చిలిలాగా ఆమె హృదయంలోకి చూస్తూ కూర్చున్నాడు ఏపిల్లలు సామాన్యంగా తాము కోడుతున్న వస్తువుకోసం హఠంవేసి కూర్చొని ఏడుస్తూ అంతల వాళ్ళను వెక్కిరించేసూ, వస్తువు పొందగానే కారే కన్నీళ్ళను లెక్క చెయ్యకుండా గలగల నవ్వేవాళ్ళు! సరీగా అల్లాంటి చలిపితనమే రాధాకృష్ణలో నిండుగా ఉంది.

పోనీ రాజు వెళ్ళిపోయాడా? అప్పటికయినా రాధాకృష్ణ పాత విషయాలు మరిచిపోయి, లేదా బయటకు చెప్పుకుండా ఉంటే బావుండేది, అట్లా అతడు మరిచి పోలేక ప్రశాంతంగా కాలం గడుపుతున్న కల్యాణి దగ్గరకు వచి గట్టుకొని వచ్చి. 'దిగులుగా ఉన్నావేం? రాజేమయినా కడ్డక్కుటాడా?' అని ఆదరిస్తున్నవాలిలా, మైకిచ్చి మరీ అవరేవను చేసే దాకుడులా బాదించేవాడు! డాక్టరు శాస్త్ర చికిత్సవల్ల శరీరాన్ని ఆరోగ్యవంతం చేస్తున్నాడు. మరి రాధాకృష్ణ ఆమె చెడిపోయిన హృదయాన్ని ఇంకా తుళ్ళ బెటుతున్నాడు. అల్లా ఆడిగిన దానివల్ల కల్యాణి హృదయంలోంచి బాధ అమాంతంగా పోతుందని రాధాకృష్ణ ఊహించుకునే వాడు బహుశా!

మూగదానిలా వెర్రిచూపులు చూస్తూ తల వంచుకునేది కల్యాణి! ఒక్కొమారు మాత్రం బాగా రెచ్చిపోయి "మనతా వాహిని అంత తొరగా ఎండిపోదు! నా జన్మలో రాజును మరచిపోను! లోకంలో నాకుండే ఆత్మీయుల్లో రాజు మొదటివాడు"అని ముఖమ్మీద చెప్పెయ్యాలని అనుకునేది అది ఆమె స్వభావానికి విరుద్ధంగావడంవల్ల చెప్పలేక చూస్తూవుండేది.

ఏకాంతంలో రాజు కంఠస్వరం ఆమెను మరీ గందరగోళం చేసివేసేది. ఆమె శృంగార హృదయానికి అస్పష్టంగా అనురాగ పూరిత కావ్యాలు వినిపించినట్టదేవి ఆమె హృదయం లోతున ఏర్పడ్డ సంతృప్తి పడదామని తొందర పడేది! కాపీ ఎందువల్లనో ఏడవలేక విశృంఖలంగా ఆహారాన్ని సహించేది.

రాజు అల్లాగే అయిపోయాడు. వీలయినంతసేపు రూము తలుపులు బిగించి కాలేజీ ఎగవేసి నిద్రపోతాడు. నిద్రపోయి నిద్రపోయి పిసిగి పొయ్యాడంటే ఏదు లెమ్మట పనిలేక తిరిగేవాడు ఊరి పలువలకు పోయి దిగంతి వ్యాప్తమైన నీలకాశాన్ని చూస్తూ కూర్చునేవాడు. అతనికి కల్యాణిని చూడాలనే ధ్యాస లేదు. ఏదో అమూల్య వస్తువు పోయిన వానిలా వెదుక్కుంటూ, విటూర్చుతూ ఏడుస్తూ, బాధపడుతూ ఉండేవాడు. ఆ వస్తువు అతడికి జన్మలో లభించదని తెలిసీ దానిమీది మమతా, లాలసా చంపుకోలేక పోయాడు!

చివరకు కల్యాణి అడిగిన అడ్రసుకూడా ఇచ్చి రాలేదు తన అక్కయ్యనూ తన్ను వేరు పరిచేందుకు వెళ్ళుమంది రాధాకృష్ణకు దీనిగాదని ఋజువు చేయాలని అనుకుని చెయ్యలేక ఇబ్బంది ఉన్నాడు!

గలిలేని గదిలో కూర్చొని విసిగి బయట అలా నడవడం ఎలా అలవాటు పడిందో అల్లాగే కల్యాణి దగ్గరకు పోయి రాజు పిలవడం! ఆమె నూతిలో అడ్డు చూసి ఉత్సాహం చూపక ఉన్నట్టే ఉంది.

ఒకసారేమో నిదానంగా కాపలేపు చూసు కోవి నేలచేసు మాటాల్లో చూపులు ఎంపి ఆమె మోసంగా కూర్చుంటారు.

ఎల్లా పడబాణ మొదలెట్టాలో యెవరు తనేటుంటే నాగా పలికేపోయి ఎనిమాత్రం ముందు ఉపక్రమించాలో ఇదరికీ అంతం చెయ్యలేక కల్యాణీ" అని నవ్వుతూ వెళ్ళిపోయేవాడు. రాజు చివరకు వేస్తూ "వెళ్లిస్తాను పనిరాదు కీమం ప్రేమిలో ఆమె నవ్వుందో, నవ్వలేదో అతడు గ్రహించలేదు

కల్యాణి చాల బాధపడిపోయేదాక ఇల్లు వర్ధుతూనే ఉంది. రాధాకృష్ణ నిశ్చింతతో నిద్రపోయాడు.

టికీలోంచి వచ్చి నూదులాగా పొడుస్తున్న సూర్యకిరణాలు మైకంలో తూలిపోతున్న రాధాకృష్ణను ఈ ఈ రేపినవి. ఎక్కువగా నిద్రపోయిన తరువాత కండ్లలోపుండే కైపుతో మంచం దిగి కాళ్లలోకి జారిపోయాడు.

కాఫీకోసం రాధాకృష్ణ మర్చిలో కూర్చుండి దిక్కులు చూశాడు. నిగ్రహించు లేక తనే వంటిల్లోకి వెళ్లాడు.

అక్కడి దృశ్యం అతన్ని నిర్ఘాంతపరిచింది. కోపం వెళ్ళిపోయి భయం గుండెల్లో పెనవేసుకొంది గాబరగా!

అంతకుముందు రాగా కుదించుకపోయి గొంతు కూర్చొని, కాఫీ పిలర్ చేస్తూనో, పక్కెర కలుపుతూ ఉండే కల్యాణి అక్కడ లేదు పరికరాలు అందుకోవాల్సిన సరంజామా కూడా అవుపడలేదు. "కాఫీ చేయడం మరచిపోయిందా?" "అదిలేకుంటే తలనొప్పి వస్తుందాయె! మరచిపోవడంవల్ల జరుగుతుంది" అని అనుకుంటూనే ఇల్లంతా గాలించి వదలి పెట్టాడు. ఆమె జాడ లేదు. గోడల చిలుక వంకెలకు వేలాడాల్సిన ఆమె తాలూకు ఉదికిన చీరెలు గూడా లేవు. ఉన్నట్టుండి ఏమైపోయినట్టు? "కల్యాణీ తన్నొదిలిపెట్టిపోయిందా?" అనే ప్రశ్న ఎవ్వుడొచ్చిందో అప్పుడే అతని కండ్లు చెమ్మగిలగా తానేమన్నా వల్లెత్తుమాట అనని కల్యాణి ఇప్పుడు లేదు. ఎవళ్ళ వింత తాను అనగలడు!

'ఎక్కడకు పోయివుంటుంది? రాజుతో ఏవన్నా—ఈ ఆలోచన రావడ తో అతని దుఃఖం యావత్తూ ఆవిరైపోయి క్రోధం అవరించింది. నేత్రాలు ఎర్రబడ్డాయి. నెత్తురంతా ఉడికి నరాలు ఉబ్బిపోయినవి! ఆ ఆలోచనతో రాధాకృష్ణ పిచ్చివాడైపోయాడు ఇల్లంతా చివరి ప్రయత్నంతో వచ్చేవాడికి గరళంపోసేలా పెదకాడు. టేబుల్ మీద పేపర్ వెయిట్‌కింద నీలపురంగు లెటర్ పాడ్ కాగితంముక్క గాలికి రెపరెపలుడుతూ అతడి చందలనేత్రాలకు అవుపించింది. ఎరమీదకు దూకే పిల్లిలా దానిమీదకు దూకాడు

"ఎణకుతున్న చేతులతో తీసికొన్నాడు.

"....నేను వెళ్ళిపోతున్నాను. వెదకినా కనబడను. వెదకడం దయచేసి విరమించండి!"

ఈ పొడి అక్షరాలక్రింద "కల్యాణి" అన్న సంతకం ఉంది.

రాజు గాడిలోనే వెళ్ళిపోయిందని త్వరలో తీర్మానానికి వచ్చాడు. జాగ్రత అశ్రాగ్రత దశలో అతనల్లా ఎంత సేపు వ్రాలో అనూహ్యం! కాపీ "రాధాకృష్ణగారు మీకు ఇట్లోనే ఉన్నారా?'' అనే పిలుపుతో ఉలిక్కిపడి చూశాడు.

రాజు అవుపించేసరికి అతనికోసం గట్లు తెంచుకుంది కాపీ ఏం చెయ్యలేక....

'కల్యాణితో నీవు వెళ్లిపోలా?'' వీరవరంగా అడిగాడు.

రాజుకు చాలా కోపంవచ్చింది. నిజమేకాపీ అతడి నయనాలు తాలి గలిగించినయి.

"లేదు. మా అక్కయ్య ఒక్కర్తే. వెళ్ళిపోయింది మళ్ళీ కనిపించదు'' అన్నాడు బొంగురు పోయిన కంఠంతో! దుఃఖంతో తడిసిన నేత్రాలు ఉపటపలాడిస్తూ. "ఏడటీ?''అని ఆశ్చర్యపోయాడురాధాకృష్ణ!

"ఇదిగో చూడండి! ఉత్తరాన్ని ప్రొద్దున్నే హాస్టల్ ప్యూన్ తెచ్చి ఇచ్చాడు" అని అతని చేతులలో ఉంచాడు— నీలపు రంగు లెటర్ పేడ కాగితం.

రాధాకృష్ణకు చదివిన కొద్దీ తలంతా అయిపోతూ! అవే మాటలూ! 'నేను వెళ్ళిపోతున్నాను! వెదకినా అవుపడను'' అంతే. మరేమీ ఎక్కువలేదు జాబు చదివి గాడిగా నిటూర్చాడు రాధాకృష్ణ! అంతకన్నా ఏం చేయాల్సిందీ తోచలేదు.

''మీ రామెకు చాలా దోహం చేశారు రాధాకృష్ణగారూ! మిమ్మల్ని అడిగేందుకు నాకేమీ హక్కులేదనుకోండి! మా ఇంట్లోంచి లేచి పొమ్మని మీ రెండుకు చెప్పలేకపొయ్యారో. అందుకే మీ ఉద్దేశ్యాన్ని ఆమె వెనకేర్పలేకపోయింది! ఏమయినా ఆమె లేదు"అని రాజా పెద్దపెద్ద అంగలతో నిర్వహాయంగా జారిగా చూస్తున్న రాధాకృష్ణను వదలివెళ్ళిపొయ్యాడు. మనతారహిత నేత్రాలతో ఎండిపోయిన హృదయాన్ని వదిలి పరచుకుంటూ అతడు వెళ్ళిపోయిన తాహ్యాకాశం లోకి చూస్తున్నాడు రాధాకృష్ణ!

పాశ్చాత్య భాషలలో భారత సాహిత్యం అనువాదం

ప్రపంచ విజ్ఞాన సమితి ప్రణాళిక

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 22—ప్రపంచ విజ్ఞాన సమితి దక్షిణ ఆసియా సహకార కార్యాలయం వచ్చే జనవరిలో న్యూఢిల్లీలో నెలకొల్పబడుతుందని తెలుస్తున్నది.

ప్రపంచ విజ్ఞాన సమితి తాలూకు ఖర్మాలంక, ఇండోనీసియా, నేపాల్, థాయ్‌లాండ్, పాకిస్తాన్ తాలూకు నేషనల్ కమిషన్స్ సహకారంతో ఈ నిర్ణయం జరిగిందని ఈ వారం రంలో జరిగిన ఇండియా నేషనల్ కమిషన్ కార్యవర్గ సంచిత సమావేశంలో తెలుపబడింది.

ఇండియా ప్రతుత్వం విద్యాశాఖ కారదర్శి ప్రొఫెసర్ హుమయూన్ కబీర్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ప్రాథమిక పాశ్చాత్య గ్రంథాలయం నెలకొల్పాలని కూడా నిర్ణయించబడింది.

ఈ గ్రంథాలయం ఎక్కడ నెలకొల్పబడేది ఇంకా నిర్ణయం కాలేదు.

ప్రజా సామాన్యం పైజ్ఞానిక విషయాలను తెలుసుకొనడానికి పిల్లల పుస్తకాలను ప్రచురించాలని కూడా నిర్ణయించబడింది.

పాశ్చాత్య దేశాలలో భారత సంస్కృతిని గురించిన వాస్తవ విషయాలు తెలియడంలోపం ప్రదర్శనాలు జరపాలని, ఉపాధ్యాయుల మార్పిడి, కళాబృందాల వినిమయం జరగాలన్నీ నిర్ణయించబడింది.

విదేశాలలో, ముఖ్యంగా పాశ్చాత్య దేశాలలో భారతీయ సాహిత్య ప్రచారంకోసం ప్రాచీన గ్రంథాలను విదేశ భాషలలో అనువదించాలనే సాహిత్య ఎకాడమీ మూడవ ఆమోదించబడింది.

ఈ అనువాదాలలో తెనుగు నుంచి వేమన పద్యాల అనువాదం. గురుజాడ అప్పారావు గారి కన్యాశుల్కం నాటకానువాదం, తమిళంలో నుంచి మహాభారత గీతాల అనువాదం, మలయాళం నుంచి ఇందు లేఖ అనే నవల అనువాదం జరగాలని సిఫార్సు చేయబడింది.

తమిళం నుంచి కంబరామాయణం కిష్కింధకాండం, తిరుక్కురళ్, సంస్కృతం నుంచి కుమార సంభవం అనువాదించబడాలనే సిఫార్సు ఇది వరకే ఆమోదించబడింది.



మీ పళ్లకు ఈ ఉత్తమ సంరక్షణ అవసరము!

ఆక్టివ్ క్లోరోఫిల్‌కు తోడు 'కోలినోస్' నురుగు

—పళ్లయొక్క ఆరోగ్యమునకు అత్యుత్తమమార్గము!

ఆక్టివ్ క్లోరోఫిల్‌గల ఆకువచ్చని 'కోలినోస్' మీ పళ్లను తెల్లవిగా చేయుటయేకాక, దంతక్షయాన్ని కలిగించే క్రిములను కూడ తొలగించి మీ యిగుళ్లను గట్టిపడుస్తుంది. మరియు మీ ఊపిరిని గంటలతరబడి సువాసనతో ఉంచుతుంది!

దీని రహస్యము ఆశ్చర్యకరమైన 'కోలినోస్' నురుగులోనే ఉంది. ఇది ఆక్టివ్ క్లోరోఫిల్‌ను నోటిలోని ప్రతి మూలకు, బ్రష్ వెళ్లలేని చోట్లకు కూడ తీసుకొనిపోవును.

మీ డబ్బుకి ఎంతో ఎక్కువ విలువ నిచ్చును! 'కోలినోస్' నురుగు వలన మీకు అద్భుతమైన పొదుపుకూడ చేకూరుతుంది. ఒక పొడి బ్రష్ మీద అర అంగుళమే చాలు. ఆక్టివ్ క్లోరోఫిల్‌గల ఆకువచ్చని 'కోలినోస్' టూత్ పేస్టునే కొనండి!

'కోలినోస్' చిరునవ్వులో ఆరోగ్యం అగుపడుతుంది!

ఎస్సో ఫ్లిట్ వాడి మీ కుటుంబ ఆరోగ్యమును కాపాడుకోండి